# యేసు జననము - అసాధారణ సంఘటనలు

# లూకా 02: 01-24

## *పరిచయం:*

ఆదికాండము నందు యాకోబు ఇచ్చిన ప్రవచనము ఇప్పుడి నెరవేరుచున్నది.

***ఆది 49:10*** *"హక్కు గల రాజు వచ్చు వరకు, సకల జాతుల వారు విధేయులై యుందు వరకు, రాజదండము యూదా చేతి నుండి జారిపోదు. రాజ ధ్వజము అతని సంతతి వారి నుండి తొలిగిపోదు"*

1. రాజదండము యూదా చేతి నుండి ఎలా జారిపోయిందో గమనించండి. యూదా రోమన్ సామ్రాజ్యం క్రింద ఉంది. అగస్టస్ సీజరు దాని చక్రవర్తి, సైరేనియస్ సిరియా గవర్నరు. యూదా దేశము, సిరియాలో ఒక భాగముగా చేర్చబడింది. హెరోదు యూదా ప్రస్తుత రాజు. ఒక ఆక్రమణదారుడు, విదేశీయుడు, ఖండాంతర శక్తి యూదా దేశముకు ఇప్పుడు పరిపాలిస్తున్నది. యూదా తన స్వంత రాజులచే పాలింపబడుట లేదు.
   - వాగ్దత్త భూమి ఇస్రయేలీయుల వశంలో లేదు. అది అన్యజనుల చేతులలో ఉంది.
   - రాజు (పాలకుడు) దేవునిచే నియమింపబడుట లేదు. అతడు రోమా సామ్రాజ్య నియమితుడు.
   - దేవుని యొక్క రాజులచే దేవాలయము నడుపబడుట లేదు. అది ఒక ఆక్రమణదారుని ఆధీనములో ఉంది.
   - దేవాలయ అర్చకులు దేవుని సేవించుట లేదు. వారు ఈలోక అధికారులకు సేవకులుగా ఉన్నారు.
2. ఎంత స్పష్టముగా, ఆశ్చర్యకరంగా ప్రవచనము నెరవేరిందో గమనించండి. రాజదండము యూదా నుండి వెళ్ళిపోయింది. రాజరికమును తిరిగి స్థాపించే వ్యక్తి వచ్చే సమయం ఆసన్న మయింది. అతడు తప్పక వస్తాడు. అతని రాకడ దేవుని చిత్తానుసారం ముందుగానే నిర్ణయింపబడింది.

విమోచకుని రాకడ యొక్క ప్రవచనము యేసుక్రీస్తునందు నెరవేరింది. రానున్న విమోచకుడు యేసుక్రీస్తు (ఆది 49:10). ఈ లోకమునకు అతని రాకడ కొన్ని అసాధారణ, సంఘటనలతో ముడిపడింది.

I. ఆకస్మికముగా ప్రకటించిన జనాభా లెక్కలు (వ. 1-6)
II. దిగ్భ్రాంతిని కలిగించే రక్షకుడు పుట్టిన స్థలము (వ.7
III. గొల్లలకు, నిజమైన దేవదూతలు ఆశ్చర్యకరంగా కనబడుట (వ.8-12)
IV. మిరుమిట్లు కొలిపే పరలోకము నుండి దేవదూతల స్తుతులు (వ.13-14)
V. ఆశ్చర్యపోయిన గొల్లలు, గురుతులను అడగడం (వ.15-18)
VI. విస్మయం చెంది, నిర్ఘాంతపోయిన తల్లి (వ.19)
VII. సాధారణ, అన్యులైన గొల్లలు దేవుని ఆరాధించుట (వ.20)





VIII. బాలుని అసాధారణ నామకరణము, దేవుడే ఎంపిక చేసిన నామము (వ.21)
IX. చట్టపరమైన ఆచారాలను ఊహించని విధముగా నెరవేర్చుట (వ.22-23)
X. దేవుడు తన కుమారుని జననము కొరకు ఒక పేద కుటుంబమును ఎన్నుకొనుట (వ.24)

## I లూకా 02: 01-06 బెత్లహేమునందు యేసుక్రీస్తు జననము, దేవుని నిర్ణయము

అద్భుత రీతిలో జనాభా లెక్కలు మొదలుపెట్టారు. మూడు విషయాలను గమనించాలి.

1. జనాభా లెక్కలను, రక్షకుని పుట్టుక గురించి తనకు గల ప్రణాళికను దేవుడు వాడుకున్నాడు, రక్షకుడు బెత్లెహేమునందు జన్మిస్తాడని ప్రవచనాలున్నాయి. ఆ వేద పఠనాలు నెరవేరాలి. యోసేపు, మరియలు గలతీయాలో నివసించారు. ఇప్పుడు మరియు నిండు గర్భవతి. అయితే రక్షకుడు బెత్లేహేములో జన్మించాలన్న విషయాన్ని దేవుడు ఎలా నెరవేర్చాలి? అందుకే జనాభా లెక్కలు సరియైన సమయంలో, సరియైన రీతిలో జరిగాయి. అనగా పేర్లు నమోదు చేయించుకోడానికి ప్రతి ఒక్కరు తమ స్వస్థలమునకు వెళ్ళాలి. ఈ లోకమునకు రక్షకుని పంపుతానన్న తన వాగ్దానమును నెరవేర్చుటకు, ఈ లోకంలోని అన్ని సంఘటనలను, అన్ని విషయములను దేవుడు అద్భుత రీతిలో తన చిత్త ప్రకారం జరిపించాడు.
2. జనాభా లెక్కలు యోసేపును బెత్లెహేమునకు తీసుకొని వెళ్ళాయి. తన పుట్టిన స్థలానికి ప్రతి ఒక్కరు తిరిగి పోవాలి. బెత్లేహేమునకు జరిగిన ప్రయాణ విశేషాలు ఎంత వివరంగా పొందు పరచబడినచో గమనించండి. రక్షకుని జననం బెత్లేహేములో సంభవించునన్న ప్రవచనము మూలము (మీకా 5:2). చరిత్రకారులు దానిని అర్థం చేసుకున్నారు (మత్తయి 2:5-6) అదేవిధముగా సామాన్య మానవులు కూడా (యోహాను 7:42). కాబట్టి ప్రవచనములు నెరవేర్చబడుటకు దేవుడు రచించిన ప్రణాళికలో జనాభా లెక్కలు చాలా ముఖ్యము.
3. మానవ ఆలోచనలకు భిన్నంగా, జనాభా లెక్కలు దేవుని ప్రణాళికను నెరవేర్చాయి. మరియ గర్భవతిగానుండెను. 'ప్రసవ కాలము సమీపించెను. (వ.5). బహుశా, యోసేపు, మరియలు ప్రసవము నజరేతులోనే జరుగునని తలంచి ఉంటారు. కాని దేవుడు వారి తలంపులను ప్రక్కకు పెట్టెను. ఆయన జనాభా లెక్కల ద్వారా, యోసేపు, మరియలు బెత్లేహేము వెళ్ళుటను అమలుచేసెను.

యేసు బెత్లెహేములో ఎందుకు జన్మించాలి?

ఎ. రక్షకుడు దావీదు కుమారునిగా తెలుపబడెను. యేసుక్రీస్తు దావీదు వంశస్తుడు-రాజు అందుచేత అతడు రక్షక రాజనుటకు అర్హత పొందియున్నాడు. దావీదునకు, అతని వంశస్థులకు దేవుడు అనంతమైన రాజ్యమును వాగ్దానము చేసెను (2 సామె 7:12; కీర్తన 39:3; 132:11)

యూదులు దేవుని యొక్క ఈ వాగ్దానములను నమ్మిరి. కావున క్రీస్తుగా పిలువబడిన యేసు (మత్తయి 1:16) వాగ్దానం చేయబడిన అబ్రహాము పుత్రుడు, దావీదు కుమారుడు.

యేసు, దావీదు కుమారుడని ఎన్నిసార్లు పిలువబడెనో గమనించండి. (మత్తయి 2:23; 15:22, 20:30–31; 21:9;15; అ.కా. 2:29–36; రోమా 1:3; 2 తిమోతి 2:8; ప్రకటన 22:16). రక్షకుని గురించి అది అందరు అంగీకరించిన బిరుదు, ప్రముఖమైన భావన. అన్ని తరాలలోను యూదులు విమోచించు రక్షకుడు ఇశ్రయేలులోనే జన్మిస్తాడని ఎదురుచూసారు. అతడు ఒక గొప్ప సైన్యాధికారిగా ఉండి, వారి దేశాన్ని మునుపటి గొప్పతనమునకు తిరిగి చేరుస్తాడని, దేశాన్ని పునరుద్ధరిస్తాడని అనుకున్నారు. నిజానికి, ప్రపంచానికి కేంద్రముగా గల దేశాన్ని స్థాపిస్తాడని అందరు ఊహించారు. దేవుని ఆధ్వర్యంలో, అతడు ప్రపంచాన్ని జయించి, దేవుని కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి కేంద్రముగా యెరూషలేములో స్థాపిస్తాడని అనుకొన్నారు. తన సింహాసనమైన, దావీదు సింహాసనము నుండి అతడు అన్ని దేశాలపై, ప్రపంచ ప్రజలందరిపై 'రక్షకుని తీర్పు యొక్క అగ్నిని' కురిపిస్తాడని అనుకున్నారు.

బి. దావీదు బెత్లెహేములో జన్మించాడు. కాబట్టి 'దావీదు కుమారుడు' కూడా అచట నుండి జన్మించవలెను.

సి. రక్షకుడు బెత్లెహేమునందు జన్మించునని వేద గ్రంథములు ప్రవచించెను (మీకా 5:2)

## II లూకా 02: 07 యేసుక్రీస్తుని జననము

అది జన్మించుటకు అర్హతలేని, దిగ్భ్రాంతిని కలిగించే స్థలము, యేసు సౌకర్యమైన పరిసరాలలో లేదు. తీవ్రమైన విషయం ఏమిటంటే, అతడు పశువుల కొట్టములో జన్మించాడు. శిశువును పశువుల తొట్టిలో పరుండబెట్టారు. ఈ జననం ఒక్కమాటలో చెప్పబడింది. అయితే దీని నుండి ఎన్నో విషయాలు మనం గ్రహించవచ్చు.

1. యేసు దుర్గంధముతో ఉన్న పశువుల పాకలో జన్మించాడు. మొదటి నుండి అతనిని, ప్రజలు తిరస్కరించారు, వెలివేశారు. మరియ ప్రసవించుటకు సత్రములో చోటు లేకుండెను. ఎవరైనా శ్రద్ధ వహించిన యెడల, కనీసం ఒక గదియైనా వారికి అందుబాటులో ఉండేది.

2. యేసు పేదరికములో పుట్టాడు. ఒకవేళ యోసేపు వద్ద ధనము ఉన్న యెడల, వారికి ఆయన గది అద్దెకయినా తీసుకునేవాడు.

3. యేసు ఏకాంతంలో, ఒంటరిగా జన్మించాడు. ప్రజలకు దూరంగా, ఒంటరి ప్రదేశంలో జన్మించాడు. మరియ, తన బిడ్డను స్వయముగా గుడ్డలలో చుట్టి పశువుల తొట్టిలో పరుండబెట్టిందని గమనించండి.





4. యేసు అవమానకర పరిస్థితులలో జన్మించాడు. ఆయన ఈలోకంలోకి ఇలా రాలేదు:
   - ఆసుపత్రి నుండి
   - సౌకర్యవంతమైన ఇంటి నుండి
   - మిత్రుని లేదా బంధువుల ఇంటినుండి గాని
   - వైద్యుని పర్యవేక్షణలోగాని
   - ఆకాశంలోని నక్షత్రాల క్రిందగాని
   - కాని దుర్గంధంతో నిండియున్న పశువుల కొట్టంలో, ఊహించడానికి కూడా తగని ప్రదేశంలో జన్మించాడు.

5. అవినీతితో నిండిన ప్రపంచంలో, పాపముతో, స్వార్థంతో, దురాశతో మరియు నిర్దయతో నిండియున్న లోకంలో జన్మించాడు. దీనివలన
   - ఈ లోకం (సత్రం యజమాని సూచించిన) తన పనులలో ఎంతగానో మునిగిపోయి, నిండు గర్భవతికి ఏ మాత్రం సహాయం చెయ్యలేకపోయింది.
   - సత్రంలో మరియకు ఎవరూ స్థలం ఇవ్వలేదు. ప్రజలకు ధనం, సొంత లాభము ముఖ్యమని తెలుస్తుంది.

***తలంపు 1:*** క్రీస్తు మొదటి రాకడను ఎంతమంది కోల్పోయారో గమనించండి. ఎంతమంది ఆయన రెండవ రాకడను గుర్తించరో ఊహించండి.

***లూకా 2:34*** *"తుచ్ఛ విషయాసక్తితోను, త్రాగుడుతోను, చీకు చింతలతోను, మీరు మందమతులుగాక, అప్రమత్తులై ఉండుడు. లేనిచో ఆ దినము ఆకస్మికముగా ఉచ్చు వలె వచ్చిపడును."*

***తీతు 2:12-13*** *"శక్తిహీనతను, లౌకిక మోహములను విడనాడి ఇంద్రియ నిగ్రహము కలిగి, ఋజుమార్గమున పవిత్రమయిన జీవితమును గడపవలెనని మనకు ఆ కృప బోధించుచున్నది. ఇట్లు ఇహలోకమందు జీవించుచూ, సర్వోన్నతుడగు మన దేవుని, రక్షకుడగు మన యేసుక్రీస్తు మహిమ ప్రత్యక్షమగు శుభదినము కొరకు నిరీక్షణతో వేచియుండవలెనని ఆ కృప మనకు తెలుపుచున్నది."*

## III. లూకా 02: 08-12 గొఱ్ఱెల కాపరులు

గొఱ్ఱెల కాపరులకు, దేవదూతలు నమ్మశక్యం కాని రీతిలో దర్శనమిచ్చారు. చాలామంది దృష్టిలో గొఱ్ఱెల కాపరులకు, దేవదూతలు అసలు కనపడరు అనే భావన ఉంది. ఈ కాపరులు అరుదుగా దేవుని స్తుతించుచు, ఆరాధించుచూ కనబడతారు. అందుచేత వారిని ఆరాధించువారు కారని చిన్నచూపు చూస్తారు. కావున మతప్రచారకులు వారిని హేళన చేసి, నిర్లక్ష్యం చేసేవారు. వారు మత కార్యకలాపాలలో పాల్గొనేవారు కారు మరియు కడుగుట, శుభ్రపరచుకొనుట మొదలైన మత సంబంధమైన నియమాలు పట్టించుకునేవారు కారు. కాబట్టి వారిని అందరూ

ద్వేషించేవారు. అంతేగాక వారి మందలు వారిని ఎల్లప్పుడు తీరిక లేకుండా చేస్తాయి. రాబోవు రక్షణ గురించి ఎంత అందమైన ముందుచూపు. అందరిచేత తిరస్కరింపబడి, పాపులుగా పరిగణింపబడిన, సాధారణ గొఱ్ఱెల కాపరులకు తన కుమారుని రాకడ యొక్క సందేశమును తండ్రి తెలియపరిచాడు.

1. దూతల దర్శనము శోభాయమానంగాను, మహిమతోను ఉంది. ఇది 'షెకైన' మహిమ. అది దేవుని సన్నిధిగల బలాన్ని కలిగి ఉంది.

2. దూత సందేశము అభయమిచ్చునదిగాను, శుభవార్త ప్రకటించేదిగాను ఉంది. ఆ దూత రక్షకుని జననాన్ని ప్రకటించాడు మరియు కాపరులను ఆ బాలుని దర్శించ వలసినదిగా కోరాడు. అతడు వారికి ఒక గురుతునిచ్చాడు. శిశువు పొత్తిగుడ్డలలో చుట్టబడి, పశువుల తొట్టిలో పరుండబెట్టబడి యుండుట వారు చూచెదరు.

***తలంపు 1:*** పాపుల యొక్క హృదయ పరివర్తనకొరకు రక్షకుడు వచ్చియున్నాడు. కనుక ఆయన రాకడ యొక్క తొలి ప్రకటన, పాపులకే ఇవ్వబడింది.

***లూకా 5:31-32*** *"వ్యాధిగ్రస్తులకే కాని, ఆరోగ్యవంతులకు వైద్యుడు అక్కరలేదు గదా! హృదయ పరివర్తన పొందుటకై పాపులను పిలువవచ్చితిని కాని, నీతిమంతులను పిలుచుటకు నేను రాలేదని సమాధానమిచ్చెను"*

***1 కొరింతి 1:26-29*** *"సోదరులారా! దేవుడు మిమ్ము పిలచిననాడు మీరు ఎట్లుండిరో జ్ఞాపకము చేసికొనుడు. మానవ దృష్టితో చూచినచో మీలోని వివేకవంతులు, శక్తిమంతులు, సాంఘికముగా ఉన్నత జీవనము కలవారు కొలది మంది మాత్రమే. వివేకవంతులను సిగ్గుపడునట్లు చేయుటకు, లోకముచే అవివేకులుగా భావింపబడువారిని దేవుడు ఎన్నుకొనెను. శక్తిమంతులను సిగ్గుపడునట్లు చేయుటకు లోకముచే బలహీనులుగా భావింపబడువారిని ఆయన ఎన్నిక చేసికొనెను. లోకముచే ముఖ్యమైనదిగా భావింపబడు దానిని నాశనము చేయుటకు, లోకము అల్పముగా, నీచముగా, విలువలేనిదిగా ఎంచుదానిని ఆయన ఎన్నుకొనెను. దేవుని సన్నిధిలో ఏ వ్యక్తియు గొప్పలు చెప్పుకొన కుండునట్లు ఆయన ఇట్లు చేసెను."*

## లూకా 01: 31 యేసు

యేసు అనగా రక్షకుడు అని అర్థము. ఆయన రక్షించును. హీబ్రూ భాషలో దీనిని 'యోషువా' అని పిలుస్తారు. అతడు రక్షకుడు అని అర్థము. అనగా విడుదల – నాశనమగు భయంకర విపత్తుల నుండి రక్షణ, విడుదల (చూడుము యోహాను 3:16). (చూడుము లూకా 9:23; రోమీ 8:3; గలతీ 1:4; హెబ్రీ 2:14-18; 7:25) ☐





## మత్తయి 01: 18 క్రీస్తు మాటకు అర్థం : రక్షకుడు

'క్రీస్తు' అను మాట 'రక్షకుడు' అను మాట, ఒకే మాట 'క్రీస్తోస్' అనే పదం నుండి వచ్చాయి. 'మెస్సయా' అనేది హీబ్రూ భాషమాట, క్రీస్తు అనేది గ్రీకు భాష పదము. రెండు కూడా ఒకే వ్యక్తిని సూచిస్తాయి, ఒకే అర్థం కలిగియున్నాయి. అభిషేకించబడిన వాడు'. మెస్సయా అనేది దేవునితో అభిషేకించబడిన వ్యక్తి. 'యేసు క్రీస్తు అని పిలువబడెను' అని మత్తయి తెలుపుచున్నాడు. (మత్తయి 1:16). అనగా యేసు, అభిషేకించబడిన వ్యక్తిగా, మెస్సయ్యగా గుర్తింపబడ్డాడు.

యేసుప్రభుని కాలంలో, వాగ్దానం చేయబడిన రక్షకుని కొరకు ఎంతో కాలంగా ప్రజలు ఎదురుచూశారు. వారి జీవన విధానం ఎంతో కఠినంగాను, కష్టతరంగాను, బీదరికంలోను గడచిపోతుంది. రోమన్ అధికారం క్రింద, దేవుడు తాను ఇచ్చిన వాగ్దానమును నిలబెట్టుకోడానికి ఇంక ఏ మాత్రం ఆలస్యం చేయడు అని ప్రజలు అనుకున్నారు. విమోచన కొరకున్న ఈ ఎదురు చూపులు ప్రజలను పూర్తి నమ్మకంతో నింపాయి. తామే మెస్సయాలమని చాలామంది ప్రకటించుకొని, తమ అనుచరుల ద్వారా రోమన్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేశారు. యేసుస్థానంలో విడుదల కాబడిన బందిపోటు 'బరబ్బ' ఇందుకు ఒక ఉదాహరణ (మత్తయి 15:6)

మెస్సయా అనేమాటకు ఎన్నో అర్థాలు వస్తాయి.

1. *జాతీయంగా:* అతడు దావీదు వంశస్థుడైన నాయకుడై ఉండాలి. యూదా దేశానికి స్వతంత్రం సంపాదించి, ప్రపంచంలో కెల్లా అతి గొప్ప స్వతంత్ర దేశంగా తీర్చిదిద్దడానికి దానిని నడిపించాలి.

2. *సైనికపరంగా:* ప్రపంచం అంతటలోకెల్లా యూదా సైన్యాలను విజయవంతంగా నడిపించే అతి గొప్ప సైనిక నాయకుడై ఉండాలి – మెస్సయా.

3. *మతపరంగా:* అతడు దేవుని నుండి నేరుగా వచ్చినవాడై, ప్రపంచమంతకి నీతిని నెలకొల్పి అద్వితీయ శక్తులు గల ఒక గొప్ప మతప్రవక్తయి ఉండాలి.

4. *వ్యక్తిగతంగా:* అతడు ప్రపంచమందంతట శాంతిని నెలకొల్పే గొప్ప వ్యక్తియై ఉండాలి.

యేసుక్రీస్తు, మెస్సయా అనే పేరును మూడు సందర్భాలలో ప్రకటించుకున్నాడు. (మత్తయి 16:17; మార్కు 14:61; యోహాను 4:26). యేసు అను పేరు అతనిని మానవునిగా చూపుతుంది. క్రీస్తు అనే

పేరు అతనిని దేవునిచే అభిషేకించబడినవానిగా, దేవుని స్వంత కుమారునిగా తెలుపుతుంది. 'క్రీస్తు' అనునది యేసు యొక్క అధికారిక నామధేయము. అది అతనిని అధికారికంగా

- ప్రవక్తగా (ద్వితి 18:15–19)
- యాజకునిగా (కీర్తన 110:4)
- రాజునిగా (2 సాముయేలు 7:12–13) గుర్తిస్తుంది.

ఈ అధికారులు ఎల్లప్పుడు తైలం చేత అభిషేకించబడుదురు. తైలం అనునది పవిత్రాత్మ యొక్క గురుతు; క్రీస్తు, మెస్సయాను పరిపూర్ణంగా అభిషేకించబడిన తైలం, పవిత్రాత్మ (మత్తయి 3:16; మార్కు 1:10–11; లూకా 3:21–22; యోహాను 1:32–33). ☐

## IV. లూకా 02: 13-14 దేవదూతలు

పరలోక 'దండు' యొక్క అద్భుతమైన దర్శనము అప్పుడు జరిగింది. 'దండు' అనగా దూతల సమూహము, 'పదివేల సార్లు పదివేలు' (దానియేలు 7:10; కీర్తన 68:17). దూతల ఆత్మీయ ప్రపంచమును, పరిమాణమును కాపరులు చూచేందుకు దేవుడు వారికి ఒక ప్రత్యేక దృష్టిని ఇచ్చియుండవచ్చు లేదా దూతల ఆత్మీయ పరిణామము భౌతిక ఆకారాలుగా మారియుండవచ్చు. దూతలు రెండు పనులు చేశారు.

1. అన్నింటి కంటే ఉన్నతమైన స్థానంలో ఉన్న ...
   - అన్నింటికంటే ఎత్తైన, గొప్పదైన రాజ్యంలో, అనగా
   - పరలోకంలో నివసిస్తున్న దేవునికి అత్యంత మహిమ, ఘనత ఇవ్వబడాలని ఎలుగెత్తి చాటారు.
2. మానవులకు శాంతి, సమాధానము, మంచి మనస్సు కలగాలని ఎలుగెత్తి ప్రకటించారు. శాంతి అనగా సఖ్యతవలన కలిగే శాంతి, దేవునికి, మానవునికి మధ్య సత్సంబంధము వల్ల కలిగే సమాధానము. వెలివేయడం, వేరుపరచడం, పోరాటం, వేర్పాటువాదం, అశాంతి మరియు పాపము వలన కలిగే భయము ఇవన్నీ పరిష్కరించాల్సిన అవసరం ఉంది. రక్షకుడు– యేసుక్రీస్తు ప్రభువు జననం వలన వెలివేయడం, వేరుపరచడం మొదలైనవన్నీ పరిష్కరింపబడుచున్నవని ... దూతల దండు దేవుని స్తుతించుచున్నది. (వ.11)

   ***కొలొసి 1:20*** *"ఈ కుమారుని ద్వారా సమస్త ప్రపంచము తిరిగి తనతో సమాధాన పరచుకొనుటకు దేవుడు నిశ్చయించెను. పరలోక, భూలోకములయందలి సమస్త వస్తువులను ఆయన తన కుమారుని సిలువబలి ద్వారా తనతో సమాధానపరచుకొనెను."*





## V. లూకా 2:15-18 గొర్రెల కాపరులు

ఉత్తేజితులైన గొర్రెల కాపరులు రుజువులు వెదికారు. వారి ఉత్తేజమును గమనించండి.

1. వారు వెంటనే శిశువు వద్దకు వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. "వారు (కాపరులు) వెళ్ళుదము పద" అని ఒకరితోనొకరు చెప్పుకొన్నారు.
2. తామే చూచుటకు త్వరపడిరి. ఈ మాటలలో ఎంతో ఆతృత కనపడుచున్నది. వారు త్వరపడ్డారు, ఆతృతపడ్డారు, వెంటనే తరలిపోయారు. అప్పుడే, వెంటనే ఆచరించుటకు నిర్ణయించుకున్నారు. వారు కాలయాపన చేయలేదు. ఆఖరుకు దూతచెప్పినట్లుగానే శిశువును కనుగొన్నారు.
3. వారు ఆ సందేశమును ఇతరులతో పంచుకున్నారు. తొలుత వారు శిశువును చూశారు. తరువాత వారు వెళ్ళిన ప్రదేశముల యందు ఆ శుభవార్తను పంచు కున్నారు. ఈలోక రక్షకుని రాకడకు వారే అందరికంటే ముందుగా సాక్ష్యమిచ్చిన వారు.
4. వారు ప్రజలలో అలజడిని కలిగించారు. అయితే వినిన వారు ఏం చేసారని చెప్పబడలేదని గమనించండి. వారు వినిన దానిని గూర్చి ఆశ్చర్యపోయారు. అయితే వారు ఎలా స్పందించారని, వారు శిశువును దర్శించారా, లేదా మాత్రం తెలియదు.

## VI. లూకా 02: 19 మరియ: వినయమునకు మరియు నమ్మకమునకు గుర్తు

అక్కడ నిర్ఘాంతపోయి, ఆలోచిస్తున్న తల్లి ఉంది. ఇది వినయాత్మకమైన, నమ్మకమైన హృదయమునకు అందమైన ఆదర్శం. తన కుమారుడు దైవకుమారుడని, నిజముగా దైవమని ఆమెకు తెలుసు. రక్షకుడు, దేవుని సొంత కుమారుడు జన్మించాడని అందరికంటే ఎక్కువగా ఆమెకు తెలుసు. ఆమె జీవితంలో ఎన్నో వేదనలను అనుభవించింది. వివాహానికి ముందే గర్భము దాల్చడం, పుకార్లపైన పుకార్లు, యోసేపుతోను, ఆమె తల్లిదండ్రులతోను మంతనాలు, నజరేతు నుండి దూరప్రయాణముకై బయలుదేరడం, దుర్వాసనలతో ఉన్న పశువుల కొట్టంలో శిశువునకు జన్మనివ్వడం, అశుద్ధముగానున్న గొర్రెల కాపరులు రావడం, దేవదూతలు దేవుని స్తుతులు పాడడం. అందరు స్త్రీల వలనే ఆమె కూడా అలసిపోయింది. ఎన్నో సంఘటనలు జరిగాయి. ఆమె అన్నింటికి కేంద్ర బిందువుగా నిలచింది. గత తొమ్మిది నెలలుగా ఆమె మనస్సులో మెదిలిన ఆలోచనలు, ఆ అనుభవాల వల్ల కలిగిన భావాలు, భావోద్వేగాలు ఎవరికి అర్థం కావు. ఆ ఆశ్చర్యములు, అద్భుతములు, విస్తు కలిగించే నిజాలు వీటి గురించి ఎవరు మాట్లాడలేరు. ఆమె చేయగలిగిందల్లా, గత కొన్ని మాసాలుగా ఆమె చూపిన విధేయత, భక్తిభావం ఇక ముందు కూడా కొనసాగించడమే. ఆమె మరొక్కసారి వినయపూరిత మనస్సుతో దేవుని ఆరాధించింది మరియు జరుగుచున్న సంఘటనలన్నీ దేవుని చిత్తమునకు పూర్ణ మనస్సుతో అర్పించింది. ఆమె మౌనంగా, జరుగుచున్న విషయాలను గమనిస్తూ, తన హృదయంలో భద్రపరచుకుంది.

## VII. లూకా 02: 20 గొఱ్ఱెల కాపరులు

ఇక్కడ సాధారణ, మత సంబంధములేని కాపరులు దేవుని ఆరాధించుచున్నారు.

1. కాపరులు సందేశమును ప్రకటించారు. విస్మయం గొలిపే యదార్థమేమనగా కేవలం ఈ కాపరులు మాత్రమే దేవుని ఆరాధించుచూ కనపడ్డారు. ఇంకెవ్వరు రక్షకుని వెదకుటగాని, స్తుతించుటగాని చెయ్యలేదు.

2. వారు వినిన దానికి, చూచిన దాన్ని గురించి కాపరులు దేవుని ఆరాధించుచున్నారు. దేవుడు వారితో మాట్లాడాడు, వారు ఆ సందేశమును స్వీకరించారు. రక్షకుని వెదకండి అన్న దేవుని సూచనలను వారు విధేయించారు. కాబట్టి వారికి రక్షకుని చూసే అదృష్టం లభించింది. వారు దేవుని మహిమపరచుటకు కారణం లభించింది. (ఎంతమంది దేవుని సందేశమును విని, ఆలకించి, చూసి కూడా స్పందించక, దేవుని ఆరాధించక ఉంటున్నారు?)

   ***యిర్మియా 29:11-13*** *"నేను మీ క్షేమము కొరకు ఉద్దేశించిన పథకములు నాకు మాత్రమే తెలియును. నేను మీ అభివృద్ధినే గాని వినాశనమును కోరను. నేను మీకు బంగారు భవిష్యత్తును నిర్ణయించితిని. అప్పుడు మీరు నాకు మొరపెట్టి ప్రార్థన చేయుదురు. నేను మీ మనవినాలింతును. మీరు పూర్ణ హృదయముతో నన్ను వెదకుదురు. నేను మీకు దొరుకుదును."*

## VIII. లూకా 02: 21 యేసుక్రీస్తుని నామకరణము.

ఈ శిశువు నామకరణము అసాధారణముగా జరిగెను. దేవుడే, శిశువుకు నామధేయము నిర్ణయించెను.

1. శిశువు తల్లిగర్భమున రూపుదిద్దుకొనక మునుపే, శిశువు దేవునిచే 'యేసు' అను పేరు పెట్టబడెను.

2. 'యేసు' అను పేరుకు రక్షకుడని, అతడు రక్షించునని అర్థము, హీబ్రూ భాషలో దీనిని 'యోషువా' అంటారు. దీని అర్థం – యెహోవాయే రక్షణము'

   ***1 తిమోతి 2:3-6*** *"అది ఉత్తమమును మన రక్షకుడగు దేవుని ఆమోద యోగ్యమును అయినది. మానవులు అందరు రక్షింపబడవలయుననుు సత్యమును తెలుసుకొన వలయునని దేవుని అభిలాష. దేవుడు ఒక్కడే, దేవుని, మనుజులను ఒకచోట చేర్చు మధ్యవర్తియు ఒక్కడే. ఆయనే మనుష్యుడైన యేసుక్రీస్తు. మానవాళి రక్షణకై క్రయధనముగా ఆయన తనను తాను అర్పించుకొనెను. మానవులందరు రక్షింప బడవలెను దేవుని కోరిక ఆయన తగిన సమయమున నిదర్శనమాయెను.*





***తీతువు 3:4-7*** *"కాని, మన రక్షకుడగు దేవుని కృపయు, ప్రేమయు ప్రత్యక్షమగుటతో, ఆయన మనలను రక్షించెను. మనము చేసిన సత్కార్యముల వలన గాక, తన కనికరము వలననే ఆయన మనలను రక్షించెను. పవిత్రాత్మ ప్రసాదించు నూతన జన్మమునకును, నూతన జీవితమునకును నూత్నీకరణ (జ్ఞానస్నానము) ద్వారా ఆ రక్షణ మనకు లభించెను. మన రక్షకుడగు యేసుక్రీస్తు ద్వారా, పవిత్రాత్మను విస్తారముగా దేవుడు మనపై కురియించెను. ఆయన అనుగ్రహము వలన మనము నీతిమంతులమై మనము ఆశించు నిత్యజీవమును పొందగలందులకు ఆయన అట్లు చేసెను. ఇది సత్యము".*

## IX. లూకా 02: 22-23 యేసుక్రీస్తు చట్టమును నెరవేర్చెను.

చట్టమునకు సంబంధించిన ఆచారములను అనుకోని విధముగా వారు పాటించారు. యేసు మూడు రకములైన ఆచార వేడుకలలో పాల్గొన్నాడు.

1. *సున్నతికి సంబంధించిన వేడుక:* (See *Circumcision,* Philippines 03:03)

2. శుద్ధీకరణ సాంగ్యము కలదు. ఇది మరియ చేయవలసిన కార్యము. శిశువు జన్మించిన తరువాత, నలుబది దినముల వరకు ఒక స్త్రీ అశుద్ధముగా పరిగణించబడును (ఆడ శిశువైతే ఎనుబది దినములు). ఆ స్త్రీ ఇంటి పనులు, మిగిలిన మామూలు పనులు చేయదగును గాని మత సంబంధమైన కార్యములలో పాల్గొనరాదు. ఆమె మతపరంగా, అనగా ఆచారాల విషయంలో అశుద్ధమైనదిగా భావింపబడును. ఆమె నలుబది లేక ఎనుబది దినముల పిదప దేవాలయంలో కానుక సమర్పించి శుద్ధీకరణము పొందవలయును. (లెవి 12:1-8).

   ప్రభునకు అంకితము చేయు సాంగ్యము (వ. 23; నిర్గమ 13:2,12,15; లెవి 27:6; సంఖ్యా 18:15-16). యెరుషలేముకు సమీపమున ఉన్నప్పుడు, మగ శిశువును దేవాలయమున అర్పించెదరు.

   అయితే, దేవుని కుమారుడైన యేసుకు ఈ మత ఆచారములను, నియమములను పాటించవలసిన అవసరం ఏమిటి? దేవుని నిబంధనలకు (సున్నతి) ఆయన క్రొత్త కాదు. ఈ నిబంధనలన్నింటిని ఆయనయే సృష్టించెను. ఆయన నిబద్ధతను శంకించ నక్కరలేదు. అతడు తానే దేవుడైయున్నాడు. శిశ్యులందరు ఆయనకే అంకితం చేయబడుదురు. అయినప్పటికీ, ఆయన అన్ని నియమములకు విధేయుడయ్యెను. కారణం ఏమిటి? ఎందుకనగా...

   ***గలతీ 4:4-5*** *"కాని కాలము పరిపక్వమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన ఒక స్త్రీ నుండి పుట్టెను. ఆయన ధర్మశాస్త్రమునకు లోనయ్యెను. మనము దేవుని దత్తపుత్రులమగునట్లు ధర్మశాస్త్రమునకు లోబడియున్న వారిని విముక్తులను చేసెను."*

***హెబ్రీ 2:17-18*** *"ప్రజల పాపముల పరిహారార్థము భగవత్సేవలో విశ్వాస నీయుడును, దయామయుడును అగు ప్రధాన యాజకుడగుటకుగాను, ఆయన సర్వ విధముల తన సోదరులను పోలినవాడు కావలసి వచ్చెనని దీని భావము. తానును శోధింపబడి వ్యధనొందెను కనుక. ఇప్పుడు ఆయన శోధింపబడు వారికి సాయపడగలడు."*

***మత్త 5:17*** *"నేను ధర్మశాస్త్రమును, ప్రవక్తల ప్రబోధమును రద్దు చేయవచ్చితినని తలంపవలదు. నేను వచ్చినది వాటిని సంపూర్ణమొనర్చుటకేగాని, రద్దు చేయుటకు కాదు."*

## PHILIPPINES 03:03 CIRCUMCISION

క్రీస్తు రాకముందు, సున్నతి అనునది ఒక వ్యక్తి నిజదేవుని అనుచరుడని తెలిపే శారీరకమైన గురుతు. దేవుడు అబ్రహామునకు, ఇస్రాయేలుకు చేసిన వాగ్దానములను నమ్ముచున్నాడనుటకు అది ఒక గురుతు (ఆది 17:10-14; రోమా 4:11). సున్నతిని కేవలం ఒక గురుతుగానే తప్ప ఇంకే ఇతర ధర్మంగా దేవుడు భావించలేదు. అది ఏ వ్యక్తిని, అబ్రహామును కూడా, నీతిమంతునిగా నిలబెట్టు సాధన కాదు (రోమా 4:9-10). అది కేవలం ఒక గురుతు మాత్రమే - దేవుని వాగ్దానాలను మానవుడు నమ్ముచున్నాడు కావున, అతడు నీతిమంతుడని పిలువబడలేదు. దానికి సంబంధించిన శారీరక గురుతు- సున్నతి.

అయితే చాలామంది సున్నతికి గల ఉద్దేశ్యమును దుర్వినియోగం చేశారు.

1. కొందరు సున్నతిని, నీతిమంతునికి చిహ్నంగా మార్చివేశారు. ఒక వ్యక్తి సున్నతిని పొందినట్లయిన, అతడు దేవుని ముందు సురక్షితముగాను, భద్రంగాను ఉంటాడు అని అనుకున్నారు. దేవుని యందు విశ్వాసము, సోదరప్రేమ, దేవుని బిడ్డగా అనిపించుకొనుటకు సరిపోవు. చాలామంది హృదయమునకు జరగవలసిన సున్నతిని మరచి, కేవలం పేరుకు మాత్రమే సున్నతి చేయించుకున్న యూదులుగా మిగిలిపోయారు.

2. కొందరు సున్నతిని వివిధ వర్గాలుగా ప్రజలను విభజించడానికి వాడుకున్నారు. సున్నతి చేయించుకున్న వారి చుట్టూ ఒక పెద్ద అడ్డుగోడ కట్టబడి ఉంది. (అ.కా. 10:1; 1 సామూయేలు 17:26;36; 2 సామూయేలు 1:20). ఎవరైనా సున్నతి చేయబడని వ్యక్తి, దేవుని ప్రజల నుండి (సున్నతి చేయబడిన వ్యక్తులు)యే కాక, దేవుని నుండి కూడా విడిపోయినట్లు, దూరంగా నెట్టబడినట్లు భావించారు. సున్నతి చేయబడని వ్యక్తిని ఇతరులు ద్వేషంతో చూశారు. యూదుల మనస్సులో దేవుడు ఇస్రాయేలు





ప్రజలను మాత్రమే ప్రేమిస్తాడని, మిగిలిన వారిని (అన్యజాతులను) ద్వేషిస్తాడని, తిరస్కరిస్తాడనే అభిప్రాయం ఉంది.

3. క్రీస్తు రాక తరువాత, దేవుడు సున్నతి 'నీతిమంతుడనుటకు గుర్తు' అనే భావనను తీసివేశాడు. (గలతీ 5:6; 6:15; కొలస్సి 2:11). ఇప్పుడు నీతిమంతుడనేది హృదయమునకును, ఆత్మకు సంబంధించినది కాని, నిబంధనలకు, నియమాలకు సంబంధించినది కాదు. (రోమా 2:25-29; 4:8-12, 23-25). దేవుని అంతరంగముగా కలిగిన వ్యక్తి, అనగా ఏ వ్యక్తి ఆత్మ, దేవుని స్వభావమందు పునః నిర్మింపబడినదో, ఆ వ్యక్తి నిజముగా నీతిమంతుడగును. మానవుడు నూతన జీవము పొందినప్పుడు, దేవుని యొక్క నీతిగల స్వభావము అతని మానవ స్వభావము యందు నాటబడును. దేవుని ఆత్మచే నూతన జన్మము పొందిన వ్యక్తి 'నూతన సృష్టి' యగును. (యోహాను 3:3; 1 పేతురు 1:20; 2 పేతురు 1:4). □

## X. లూకా 02: 24 పేదల సమర్పణ

తన కుమారుడు ఒక పేద కుటుంబములో జన్మించుట దేవుడు ఉద్దేశ్యపూర్వకముగా చేసిన నిర్ణయము. మరియ రెండు పావురములను సమర్పించెనని గమనించండి. ఇది పేదలు చేయు సమర్పణ, ధనవంతులు ఒక గొఱ్ఱె పిల్లను గాని, రెండు గువ్వలను గాని సమర్పించుదురు. కావున దేవుడు తన కుమారుని ఒక సాధారణ కుటుంబమునందు, ఏ విలాస భోగములు లేక జీవించుటకు ఒక పేద కుటుంబమును ఎన్నుకొనెను.

***తలంపు 1:*** మన జీవితంలో మనం ఏమైనా అనుభవించవలసినప్పటికీ, అవన్నియూ, పేదరికముతో సహా - క్రీస్తు ఇదివరకే అనుభవించెనని గుర్తుంచుకొనుము. మనము అనుభవించు బాధలను గురించి అతనికి తెలియును. కనుక అతడు మన కష్టములలో మనతోడుగా ఉండి, మనలను బలపరచి, మనలను వాటి గుండా నడిపించును. (హెబ్రూ 4:15-16). ■